# యేసు ఆరోహణుడాయెను పరిశుద్ధాత్మ అవరోహణుడాయెను

## (Jesus Ascended and the Holy Spirit Descended)

**I. అపొ. కార్య. 1:1-3.** మొదటి పుస్తకములో:

లూకా యేసు పరలోకమునకు తీసుకొని పోబడు వరకు ఆయన చేసిన దానిని, బోధించిన దానిని వ్రాసాడు. ఈ విషయములు మన మనస్సులో ఉంచుకొనవలసిన అవసరం ఉన్నది. "అపొస్తలుల కార్యములు" చదువుతుండగా ఇతర సువార్తలలో మరియు లూకాలో యేసు ఏమిచేసెను, బోధించెను అను వాటిని మనం తెలిసికొన వలెను. ఇప్పుడు ఆయన భౌతిక మరణం నుండి తండ్రియైన దేవుడు ఆయనను లేపిన తరువాత పరలోకమునకు కొనిపోబడిన సమయం వరకు యేసు ఏమి చేసెను, ఏమి బోధించెను అనే సంగతిని గురించి మనము ఆలోచించాలి. అపొ. కార్య. 1:1-11 చదవండి.

A. యేసు తాను భౌతిక మరణము నుండి పునరుత్థానుడైన తరువాత నలభై రోజులలో ఆయన చేసిన దానిని గురించి బైబిలు మనకు తెలియజేస్తున్నది ఏమిటి:

1. మత్తయి 28:9. సమాధి దగ్గర ఉన్న సహోదరిలకు శుభములు చెప్పెను. అప్పుడు యేసు, "మీరు వెళ్ళి, నా సహోదరులు గలిలయకు వెళ్ళవలెననియు వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను."
2. మార్కు 16:9. మగ్దలేనె మరియ వారిలో ఒక స్త్రీ.
3. మార్కు 16:12. ఎమ్మాయు మార్గములో ఇద్దరు వ్యక్తులకు యేసు కని పించాడు.
4. లూకా 24:13-18. ఆ గ్రామము పేరు ఎమ్మాయు, యెరూషలేమునకు ఏడు మైళ్ళ దూరములో ఉన్నది. ఎమ్మాయు మార్గములో యేసు కలిసిన ఇద్దరిలో ఒకరి పేరు క్లెయెపా.
5. యోహాను 20:19-26. యేసు శిష్యులకు కనిపించెను, ఆయన పునరుత్థానము తరువాత యెరూషలేములో మరుసటి ఆదివారమున, మరల ఒక వారం తరువాత ఆయన వారిని కలిసెను. తోమా కూడా అక్కడ వుండెను.
6. అపొ. కార్య. 10:41. పేతురు కొర్నేలికి మరియు అతని యింటి వారికి ఇలా చెప్పాడు, "దేవుడాయనను మూడవ దినమున లేపి ప్రజలకందరికి కాక దేవుని చేత ముందుగా ఏర్పరచబడిన సాక్షులకే, అనగా ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయనతో కూడ అన్నపానములు పుచ్చుకొనిన మాకే, ఆయన ప్రత్యక్షముగా కనబడునట్లు అనుగ్రహించెను."
7. అపొ. కార్య. 13:30,31. అంతియొకయలో ఉన్న సమాజ మందిరములో నున్న యూదులకు పౌలు ఇలా చెప్పాడు, "అయితే దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెను... ఆయన గలిలయ నుండి యెరూషలేమునకు తనతో కూడ వచ్చిన వారికి అనేక దినములు కనబడెను; వారిప్పుడు ప్రజల యెదుట ఆయనకు సాక్షులైయున్నారు."
8. యోహాను 21:1. నలభై రోజుల వ్యవధిలో ఒకసారి, యేసు, పేతురు, తోమా, నతనయేలు, యాకోబు మరియు యోహానులను తిబెరియ సముద్రం ఒడ్డున చేపల భోజనము కొరకై వారిని కలిసెను.
9. 1 కొరింథీ. 15:5-7. ఆ ప్రజలతో పాటుగా, యేసు సహోదరుడైన యాకోబు మరియు 500 మంది ప్రజల కంటె ఎక్కువ మంది యేసును చూచెను.
10. అపొ. కార్య. 1:4-11. చివరిగా, ఆయన పరలోకమునకు ఆరోహణం అయిన యెరూషలేము దగ్గర వున్న ఒలీవల కొండ మీద పన్నెండు మందిలో పద కొండు మందిని యేసు కలిసెను.

బి. నలభై రోజుల వ్యవధిలో యేసు ఏమి చేసెనో మనకు తెలియదు; ఏమైనప్పటికిని, ఆయన బోధించినది మనము ఎరుగుదుము. ఆయన దేవుని రాజ్యమును బోధించెను. మొదటి శతాబ్ధములో దేవుని సంఘమును కట్టుట కొరకు ఈ సందేశమునే యేసు బోధించి, పరిశు ద్ధాత్మ ద్వారా అపొస్తలులు బోధించునట్లు వారికప్పగించినాడు (అపొ. కార్య. 20:25). ఒక రాజ్యము గురించి ఆలోచించి నప్పుడు, మనం సాధారణముగా రాజ్యము యొక్క ప్రధానమైన నాలుగు విధము లను గూర్చి ఆలోచిస్తాము.

1. అధికారములు, సంస్థానము, పౌరులు మరియు పౌరులను పరిపాలించే చట్టము.
2. మత్తయి 28:18 చదువుట ద్వారా, పరలోకముపైన భూమిపైన యేసుకు సర్వాధికారము ఇయ్యబడియున్నదని మనం అర్థం చేసుకొనవచ్చు. కాబట్టి యేసు-అధికారిగాను, పరలోకము భూమి-సంస్థానముగాను ఉన్నవి.

   తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములో బాప్తిస్మము పొందిన వారు-పౌరులుగా ఉన్నారు. అపొస్తలులు బోధించిన యేసు బోధలకు వారు విధేయులు.
3. యోహాను 18:37 చదువుట ద్వారా, యేసుక్రీస్తు రాజ్యపౌరులు సత్యము పక్షముగా ఉ

న్నవారులో ఉంటారని గ్రహించవలెను. సత్యము, ఆయన రాజ్యము యొక్క చట్టము. మానవుని ఆత్మ దేవుని కుమారునిగా ఎలా అభివృద్ధి చెందునో తెలియజేసే దానిని గూర్చిన సత్యమే క్రొత్త నిబంధన నియమము (రోమా 8:29; హెబ్రీ. 8:12).

4. ఈ జీవ నియమము యేసు భూమి మీద ఉండగా బోధించబడి ప్రదర్శించ బడింది (యోహాను 1:1-4, 12,13). "నేనే మార్గమును సత్యమును జీవమునైయున్నాను." యోహాను 14:6

## II. యేసు ఆరోహణమయ్యేను మరియు పరిశుద్ధాత్ముడు అవరోహణమయ్యేను.

*ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా, ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటి నన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని. అపొ. కార్య. 1:1,2*

యౌవన సంఘములలో ఉన్న బైబిలు బోధకులకు సహాయము చేయడానికి ఈ బైబిలు వ్యాఖ్యాన సహితసాధనాలు, పటములు మరియు పాఠములు రూపొందించ బడ్డాయి. సువార్తికుల (మిషనరీ) కష్టము చేత ప్రారంభించ బడిన సంఘములలో బోధకులకు గొప్ప అవసరత ఉన్నది. ఇది అపొస్తలుల కార్య ముల మీద వ్యాఖ్యానము కాదు; కాబట్టి, పటములు మరియు పాఠములు బైబిలు బోధకులకు తమ తరగతి సిద్ధపాటులో సహకరించేలా రూపొందించబడ్డాయి. క్రైస్తవు లందరూ బైబిలులోని వివిధ రకాల సాహిత్యమును చదవడం కొరకు సరియైన బైబిలు సూత్రములను తప్పక అన్వయించవలెను. ఈ సమాచారము ఒక వృత్తాంతమును చదువుట కొరకు రూపొందించబడినది.